# రైతుల బెంగ తీరుస్తున్న బెండ

బెండ పంట

**తొట్టంబేడు, నూస్‌టుడే:** ఇసుకతలం సారా రణ పంటలకు స్వస్తి పలికి.. ప్రత్యామ్నాయ పంటవైపు మళ్లుతున్నారు. ఆదిక దిగుబడులతో రాణిస్తున్నారు. ప్రధానంగా సుస్థిర విధానంలో సాగు చేపట్టడమే కాకుండా నేలదిను చిత్తడిలో ఎరువులను వినియోగిస్తూ తక్కువ తుపుల నివారణ చర్యలు తున్నారు. తొట్టంబేడు మండలం శివనారాయణ గ్రామానికి చెందిన వైష్ణవి వెంకటేష్ గత రెండేళ్లుగా బెండ సాగుకు ప్రాధాన్యం చుట్టే రీతిలో చేస్తూ ఆదాయాలను ఆర్జిస్తున్నారు.

**సాగు విధానం.** బెండ సాగుకు నీరు నిలువని సారవంతమైన నేలలు అవసరం. అన్ని కాలాల్లోనూ సాగు అనుకూలమే. ప్రధానంగా వర్షాలకు ముందుగా విత్తనాలు విత్తుకోవాలి. సాగుకు ముందు నేలను రెండు సార్లు బాగా దుక్కిచేసి కలియ దున్నాలి. అందులో తగినంత దీమీ పశువుల ఎరువు, వేపపిండి మిశ్రమం వేసుకోవాలి. ఒకటి నుంచి రెండు అడుగుల దూరంలో బోదెలు చొప్పున చేసి కలియ దున్నాలి. బెండ పంటను సీటి సమయాలు తక్కువ ఉన్న రైతులు సాగు చేసుకోవచ్చు.

**సంరక్షణ చర్యలు.** శ్రీకాళహస్తి, నాయుడు పేట పట్టణాల్లో నాణ్యమైన విత్తనాలు అందిస్తూ 60 సెంట్ల విస్తీర్ణంలో సాగు చేసేందుకు 1.5 కేజీల విత్తనాలను రూ. 6 వేలకు కొనుగోలు చేశారు. విత్తనాలను అరే ఆరుగు కంటే తక్కువ దూరం లోనే విత్తుకోవడం, కలుపు నివారణ చర్యలు క్రమంతప్పకుండా చేపట్టాలి. వర్ష కాలంలో చేను ఫ్లగా నిండ సాగుకి రైతు వెంకటేష్ గత రెండేళ్లుగా బెండ సాగుకి ప్రాధాన్యం చుట్టే రీతిలో చేస్తూ ఆదాయాలను ఆర్జిస్తున్నారు.

**లాభాలు వస్తున్నాయి**

గత రెండేళ్లుగా బెండ తోట సాగు చేస్తున్నా నష్టాలు చవిచూడలేదు. గతంలో ఇదే పంటను సాగు చేసి రూ.35 వేలు పెట్టుబడి పెట్టా. కూలీలు, మందులు ఖర్చులు పోను రూ. 1.10 లక్షల ఆదాయం వచ్చింది. బెండ సాగుకు కూలీల వినియోగం తక్కువ అయినందున ఈ ఏడాది సాగుకు శ్రీకారం చుట్టాను.

**- వెంకటేష్, రైతు, శివనారాయపురం, తొట్టంబేడు మండలం**

# వాహన సేవలో తరిస్తూ..!

- శ్రీరంగం శ్రీవైష్ణవులది ప్రత్యేకత
- ఇతర వృత్తుల్లో ఉంటూనే ఉత్సవాల్లో భాగస్వామ్యం

పల్లకీని మోస్తున్న శ్రీరంగ శ్రీవైష్ణవులు

**తిరుచానూరు, నూస్‌టుడే:** శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారు పలు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సేవల్లో తమకొరవులలోని శ్రీరంగానికి చెందిన శ్రీవైష్ణవ సంప్రదాయకులను పాల్గొంటున్నారు.

❖ శ్రీరంగంలో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వైష్ణవ శ్రీరంగాన్ని సేవ్యత్తులలో 32 ఏళ్లుగా అమ్మవారి వాహనసేవ కైంకర్యంలో పాలు పంచుకుంటున్నారు. వీరు మొత్తం 52 మంది ఉన్నారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఐటీ రంగంలో.. మరికొందరు ప్రైవేట్, బ్యాంక్ ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరిలో పలువురు విద్యార్థులూ ఉన్నారు.

ఆమ్మవారి వాహనం ఎంతటి జరుపున్నా భక్తి భావంతో ఈ సేవలో తరిస్తున్నారు. ఒక్కో వాహనానికీ మధ్య ఉండే 28 అడుగుల వ్యత్యాసం నాలుగు తుండ్ల, కొయ్యతో తయారు చేసిన రెండు అర్ధ పల్లీలు, గొడుగు పలకలు, ఇద్దరు ఆర్చకులు, గొడుగులు పట్టేందుకు మరో ఇద్దరు ఉంటారు. వీటన్నింటినీ కలిపితే ఒక్కో వాహనం రెండున్నర టన్నులకు పైగా బరువుంటుంది. ఇదయం, రాత్రి వాహన సేవలో ఒక్కో వాహన సేవలో సుమారు మూడు గంటలపాటు బరు షును మోస్తూ వాహన బ్యారర్లు తమ భక్తిభా వాన్ని చూపుతున్నారు. మూడు గంటల పాటు నమచుకుంటూ ముఖం మీద మోస్తూ నాలుగు మాడవీధుల్లో తిరగడమంటే సాధారణ విషయం కాదు. ముఖంపై తుప్పి కాయ కాసినట్లు మారినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా అమ్మవారి సేవలో తరిస్తున్నారు.

❖ శ్రీరంగంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలోనూ వీరు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వీరు వాహనం మోసేటప్పుడు, వారి నడకలో వాలుగు రకాల్లాన విధానాలు పాటిస్తారు. ఎదురు వాహనంపై ఉన్న అమ్మవారు, వాహన సేవ పీఠిస్తున్న భర్తను తన్మయత్వం చెందుతారు. తిరుచానూరు ప్రాకార్మోత్సవాల వచ్చాయంటే తమ ఉద్యోగాలకు సెలవులు పెట్టి వచ్చేస్తారు. వీరికి తితిదే ఉచితంగా బస, భోజనం కల్పించి, వస్త్ర సమ్మానం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తోంది.

❖ వాహన సేవకులు మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీమహావిష్ణువు వేదిని అయిన శ్రీపద్మావతి అమ్మవారిని తమ భుజస్కంధాలపై మోయడం పూర్వజన్మ సుకృతమన్నారు. అందరికీ ఈ అవకాశం రాదని, అమ్మవారి ఆశీర్వచనాలే తమకు బలువంటి మహాద్భాగ్యం దక్కిందని వారందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శీతాకాలంలో పశువులకు బీకాతో రక్ష

రైతేరాజు

**దేవనకొండగిగ, నూస్‌టుడే:** ఆవులు, గేదెలకు శీతాకలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. శీత కాలంలో వచ్చే కొన్ని వ్యాధులు సూక్ష్మాతి సూక్ష్మమైన కణులలో వ్యాపించి ఉంటాయి. పశువులు ఈ వ్యాధుల బారిన పడితే వైద్యం లేదు. అందు చేత వ్యాధులు దరిచేరకుండా చూడడమే పాడిరైతులకు మంచిది. వ్యాధులు సోకకుండా ఉంటాలంటే ముందస్తుగా పశువులకు బీకాలు వేయించుకోవడమే ఉత్తమం.

**పెచ్‌ఎస్ టీకాలు:** ఆవులు, గేదెలకు తప్పకుండా టీకా వేయించాలి. దీనివల్ల పశువుల్లో గొంతువాపు వ్యాధి రాకుండా నివారింపవచ్చును. ఈ వ్యాధి సోకితే పశువులకు గొంతువాపు రాచడుతోపాటు శ్వాస తీసేటప్పుడు గురక వస్తుంది.

**గోట్ పాక్స్ టీకా:** ఈ టీకా వేయించడం ద్వారా ఆవుల్లో చర్మ ముద్ద లోగిన్ రాకుండా నివారించవచ్చు. ఈ వ్యాధి సోకిన ఆవులకు చర్మంపై దీమువే కాకిన గడ్డలు, కాళ్లలో నీరు చేరడం మంటి లక్షణాలు ఎదుర్కొంటాయి. ఆసరోగ్యాన్నిసి గరువతాయి.

పాడి రైతు లందరూ టీకాపై ఆసోహ లకు గురికాకుండా పశువులకు పైన తెలిపిన టీకాలు చేయించుకుంటే గొంతువాపు, చర్మ ముద్ద రోగాల బారినుంచి నివారించవచ్చు.

**డె.తిరుపతిరావు(ప్రాథమిక), పశువైద్యాధికారి, కాటూరు**

# అధిక వర్షాలకు పరిలో జాగ్రత్తలు

**రేణిగుంట:** ఉపాసు కారణంగా ప్రస్తుతం పరుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో పరిలో నష్ట తీవ్రతను తగ్గించటానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రాసి వేపిక్ ప్రసాద శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు వలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

**నీట మునిగితే..** వర్షాలకు నారు మడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వరుసులో 3 రోజులు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి చేయాలని, నారు మడిలో చల్లిన విత్తనం మొలక బయటకురాని పొడి విత్తనం చల్లితే 5 రోజులు వీటిని నీట మునిగినా మొలక శాతం దెబ్బ తినదన్నారు. మొలక కట్టిన విత్తనం చల్లిన 4వ రోజు నారుమడి నీట మునిగినా మొలక దెబ్బ తినకుండా మొలక మష్యంలని అందువల్ల వీలైనంత త్వరగా నీటిని బయటకు పంపే ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. విత్తిన 7 నుంచి 30 రోజుల మధ్యలో నారు 5 రోజులు కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతిని అవకాశం ఉంటుంది, నారు మడి నుంచి 5 రోజులు లోపు నీరు పూర్తిగా బయటకు తీసిన తర్వాత కిలో యూరియా, కిలో పొటాష్ ఎరువులను పైపాటుగా చేయాలి చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉష్ణగర 6 కిలోలు సూపర్ ఫాస్ఫేట్ చేయాలని తెలిపారు. ❖ నారు మడికి తెగుళ్లు సోకినందుకు కార్తెంచికుండగు గ్రామ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

**నారుమడి అధిక వర్షాలకు గురైతే..** నీట మునిగిన నారుమళ్లు త్వరగా తక్కువ వేందుమ 5 సెంట్ల నారు మడికి కిలో యూరియా, కిలో పొటాష్ ఎరువులను పైపాటుగా చేయాలి. వరి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉష్ణగర 6 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చేయాలి. తర్వాత కార్తెంచిఉపను గ్రామ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

# ప్రశ్న జవాబు

**జవాబు:** గొంగళి పురుగులు ఆకుల లోపల దాగి ఉండి పత్ర హరితాన్ని గోకి తినేయడంతో ఆకులు తెల్లబడి పోతాయి. పంట ప్రత దశలోనూ ఈ పురుగు ఆశించి నష్టం కలుగచేస్తోంది. పోటాష దశలో నష్టం ఎక్కువగా ఉంటుంది. పిలక దశలో చేనుకు అడ్డంగా తాడుతో 2-3 సార్లు లాగితే పురుగులు కింద పడిపోతాయి. థైరోమెథాక్సామ్ 500 మిల్లీ లీటర్లు లేదా ఇసిపేడ్ 300 గ్రాములు లేదా కార్బాఫ్యూరాన్ థ్రెడ్ 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీ చేయాలి లేదా కార్బాఫ్యూరాన్ థ్రెడ్ 4ఆ గుళికలు ఎకరాకు 8 కిలోలు చేయాలి.

# పరిష్కారం చూపండి సారూ..!

- మండలాల్లో ఆలకించట్లేదు
- గ్రీవెన్స్‌లో అర్జీదారుల వినతి

**నూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్**

తమ వినతులపై విచారణ చేపట్టి న్యాయం చేయాలంటూ అర్జీదారులు వేడుకున్నారు.. ప్రీక్షకులలో ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం లభిం చలేదని కలెక్టరేట్‌లో ఉన్నతాధికారుల ఎదుట వాపోయారు. మండల కార్యాలయాలకు వెళ్లి అర్జీలు ఇందిస్తుంటే వాటిని పట్టించుకుంటున్న నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. అప్పుడ సర్జిరె నమాదానం కూడా చెప్పట్లేదని.. అందుకే కష్టమైనా.. నష్టమైనా శ్రమకోర్చి కలెక్టరేట్ వరకు వచ్చామని బాధితులు వాపోయారు. ఉసురం జిల్లా ఆదికారులైనా తమ గోడు ఆలకించి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన బాధితులు విన్నవించారు.

## దౌర్జన్యం చేసి ఆక్రమించారు



మా అమ్మ పేరిట గ్రామంలో 4.12 ఎకరాల వ్యవ సాయ భూమి ఉంది. ఈ భూమి ఎన్నో ఏళ్లుగా తమ అనుభవంలో ఉంది. గ్రామంలోని కొందరు దౌర్జన్యం చేసి ఈ భూమిని ఇక్రమించారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి ఆ భూమి తమకు దక్కేలా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నా. **-తిమ్మయ్య, జె.బి.కొత్తూరు, వి.కోట మండలం**

## కావులవ పోరంబోకు భూమున్ని ఆక్రమించారు..

మా పంచాయతీలో ఆరమాపురపల్లిలో కావులవ పోరంబోకు భూమున్ని ఆక్రమిస్తున్న కొందరు వ్యక్తులు ఇక్రమించి.. మామిడి, అరటి, నిమ్మ చెట్లు నాటారు. ఇక్రమణదారులు కావులవ పక్కన భూములున్న వారైనప్పటికీ ఇలా ప్రభుత్వ భూమిని ఇక్రమించడం సరికాదు. ఇక్రమణదారులపై చర్యలు చేపట్టాలని అర్జిస్తున్నా. **-దామోదర్‌చౌదరి, దాసరిపల్లి, యాదమరి మండలం**

## కార్డులో వివరాలు అప్‌డేట్ చేయాలి..



మాది పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ప్రస్తుతం ఆర్జి ఇంట్లో ఉంటున్నా. నాకు ఇటీవలే వివాహం జరిగింది. నా పేరిట ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసి గృహ నర్మాణ పథకం కింద రూ.5 లక్షలు కూడా వచ్చాయి. అధికారులు చేసిన తప్పిదాల వల్ల రేషన్ కార్డులో అప్‌డేట్ అయితేనే పథకాలు వస్తాయి. అధికారులు ఇందుకు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నా. **-ప్రియాంక, వైఎన్‌కోట్ కాలనీ, చిత్తూరు నగరం**

# రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న జేసీ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, నూస్‌టుడే:** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జేసీ విద్యాధరి ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో పాటుగా నర్సరీంచిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ.. ప్రస్తుత ఖైరీఖ్యాలలో పంట నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ఎంతో చేసిన పంటలన్నీ పాగ చేస్తూ నిర్ణీత వ్యవధిలోగా ప్రీమియం చెల్లించిన రైతులు పథకానికి అర్హులన్నారు. వీటిని ఎలా చేసుకోవాలనే అంశంపై అధికారులు మూర్తీశ్వష్ట, మండ సూదర్‌రెడ్డి, ఎడీవీం హనీక్, ఆర్డీవో శ్రీనివాసులు, సీపీవో సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

# ఏఎస్పీ చెప్పినా దిక్కులేదు!

- ఫిర్యాదు తీసుకోవన్న సీఐ
- పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్‌లో బాధితుడి ఫిర్యాదు

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ

**చిత్తూరు (నేరవార్తలు), నూస్‌టుడే:** గ్రీవెన్స్‌కు వచ్చే వారం రోజులో సమస్యకు పరిష్కారం చెప్పామని ఏఎస్పీ చెప్పిన మాటకే దిక్కు లేకుండా పోయింది. ఓ బాధితుడు రెండు వారాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం అందకపోగా.. అధికారుల మింత వైఖరి వెలుగుచూసింది. చిత్తూరు న్యూటాంజ్ కాలనీకి చెందిన ప్రవీణ్‌రెడ్డి (పైచేయి ఉద్యోగి. గత నెల 20న బస్సెంబులో తన ల్యాప్‌టాప్ చోరీకి గురవగా మద్దూర్ పోలీసులను ఆశ్రయించారు. అది ఎలక్ట్రానిక్ పమ్మువ కావడంతో సీఐ ఐయాదమయ్య విచారణ తీసుకుచేయమని అంగీకరించలేదు. ల్యాప్‌టాప్ తాను ఉద్యోగం చేసే సంస్థకు చెందినది కావడంతో ఫిర్యాదు ఇచ్చి ఎస్ఐ ఆర్ కాపీ కార్బాఫ్యూరాయలో చూపాలని కోరినా పలేకం లేదు. గత వారం గ్రీవెన్స్‌లో ఏఎస్పీని సంప్రదించగా.. ఆయన చిత్తూరు డీఎ స్పీకి సిఫార్సు చేసి ఫిర్యాదు నమోదు చేయాలంటూ ఆదేశించారు. డీఎస్పీ.. సీఐకి ఫోన్ చేసి చెప్పగా.. తాను ఫిర్యాదు తీసుకోనని సీఐ చెప్పడంతో నివ్వరపోయిన బాధితుడు వెనుదిరిగాడు. ఇదే విష యాన్ని సోమవారం గ్రీవెన్స్‌లో ఏఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ❖ జిల్లా వ్యాప్తంగా కుటుంబ నమస్యలు 8, మోసం 2, వేధింపులు 3, భూ సమస్యలు 7, నగదు సమస్యలు 3 రొప్పున 24 రొప్పున వచ్చిన ఫిర్యాదులను ఏస్పీ మణికంఠ, ఏఎస్పీ రాజశేఖరాలు స్వీకరించారు. వారిని వారం లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## 'వగ్ల వీరేయాలు తీసి వెరిచిస్తున్నారు'

తన భార్యకు మత్తు టాబిన కాఫీ తాగించి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.35 లక్షలు మోసం చేశారని ఓ వ్యక్తి ప్రేమ్‌కుమార్ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. పలమనేరులో దుస్తుల వ్యాపారం చేసే ఓ మహిళ దుకాణానికి.. తన భార్య ఖనవరి 13న వెళ్లగా మత్తు కరిపిన కాఫీ తాగించగా ఆమె స్పృహ కోల్పోయిందన్నారు. ఆపై ఆమె నగ్న వీడియోలు చిత్రీకరించారన్నారు. మెల కువ వచ్చాక వీడియోలు చూసి బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులివ్వమని డిమాండ్ చేశారన్నారు. స్పెరిక పోలీసుశైవవ్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా న్యాయం జరగలేదని, అందుకే చిత్తూరు వచ్చామని బాధితురాలి భర్త వాపోయారు.

సీఈవో రవికుమార్‌కు సత్కరించిన ఎస్వీయూ నాయకులు

# కార్యాన్ని నియామక పోస్టులు త్వరగా ఇవ్వాలి

**చిత్తూరు జడ్పీ, నూస్‌టుడే:** వివి రిస్పాన్స్‌లో ఆకాల మరణం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు త్వరగా కారుణ్య నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్వీయూ నాయకులు జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడికి సోమవారం విన్నవించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో ఎస్వీయూ నాయకులు ఆయనను సత్కరించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. కారుణ్య నియామకం ప్రక్రియ రెండేళ్లలో చేపట్టే ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు సీఈవో హామీ ఇచ్చారు. ఎస్వీయూ సహాధ్యక్షుడు గంటా మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదనమోహన్‌రెడ్డి, మోహన్‌యాదవ్, నాయకులు యువరాజ్, దిల్లేశ్వర, సర్వోర్, మధు, ఉమాపతి, గుణశేఖర్, దీక్షిత్‌లు, అమర్ పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో ఎస్‌సీసీ ఉమ్మడి రాష్ట్ర డీజీ


మధుసూదన్‌రెడ్డికి శాలిక అందజేస్తున్న ఈవో గురుప్రసాద్

**కాణిపాకం, నూస్‌టుడే:** శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని ఎస్‌సీసీ ఉమ్మడి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. తితిదే పి.గురుప్రసాద్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారి స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పంరితులు వేదశాస్త్రపఠనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఎస్‌స్కెర్ వీఎస్ఓ పాల్గొన్నారు.

## వెంకటే కొత్త ధరలు

| | |
|---|---|
| ఫ్రాబల్ (రైతు ధర) | 92 |
| రత్నకే | 114 |
| లేయర్ | 110 |
| ఫ్రాబల్స్ | 165 |
| ఫ్రాబల్స్ స్కిన్ లెస్ | 188 |
| లేయర్ మాంసం | 187 |

# సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

**చిత్తూరు కలెక్టరేట్, నూస్‌టుడే:** రిత్తుడో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు.. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు విన్నవించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్రమోదీ ఫొటో తప్పక ఏర్పాటు చేయాలని కోరారు.

# బస్సు దిగుతూ ప్రయాణికుడి మృతి

**పలమనేరు, నూస్‌టుడే:** పట్టణం సమీపంలోని నాగమంగళం వద్ద ఆర్టీసీ బస్సు దిగుతూ దగుం జయ(50) అనే ప్రయాణికుడు మృతి చెందారు. సోమవారం రాత్రి కుప్పం నుంచి పలమనేరు మస్తు ప్రయాణానికి గురయ్యారు. బస్సు దిగుతున్న సమ యంలో కాలు జారడంతో రోడ్డపై పడి అక్కడికక్కడే మృతిచెందారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

**చిత్తూరు(నేరవార్తలు), నూస్‌టుడే:** చిత్తూరు నగరం కొండ మిట్ట ఏఆర్ టాస్‌గైట్ వద్ద గంజాయి విక్రయిస్తున్న మార్తి జలి యాస్ రామమార్తి ఆలియాస్ అనిల్ రామ, వేశనిను అరెస్టు చేశామని చిత్తూరు ఒకటో పట్టణ సీఐ ఐయాదమయ్య తెలిపారు. ఏఆర్ టాస్ లైన్ వద్ద ఉన్న శిలిలువుల నిమాన ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద రూ. 65 వేలు విలువ చేసే 2.175 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నామని, వీరిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

# దుకాణంలో చోరీ

**పలమనేరు:** రెక్కుమాను సర్కిల్ వద్ద షహరీలింది చెందిన గోనెసం దుం దుకాణంలో చోరీ జరిగింది. ఆదివారం రాత్రి దుకాణ తాళాలు తెరిచి రూ 40 వేల నగదు, కొన్ని వెండి నాణేలు తీసుకెళ్లారు. సోమ వారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ❖ ప్రభుత్వ దీగ్రీ కళాశా లలోని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌లో రూ.39 వేల విలువ చేసే ఆట వస్తువులు చోరీ గురయ్యాయి. ఆదివారం రాత్రి తాళాలు పగులగొట్టి క్రికెట్ బ్యాట్లు, బాల్స్, క్రికెట్ కిట్ బాలజట్టి చెందిన ఆట వస్తువులు ఎత్తుకెళ్లారు. బాధి తుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# దీఈఈడీ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల విడుదల

**చిత్తూరు విద్య:** డీఈడీ మొదటి సంవ త్సరం సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది డీఈవో వరల క్ష్మి సోమవారం తెలిపారు. ఆరూ ఫలితా లను www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చున్నారు.

# చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**చిత్తూరు(నేరవార్తలు), నూస్‌టుడే:** సూరధ గొడుగుమూరుకు చెందిన విజయశాస్త్రిల్(28) కొద్దినాలు నుంచి మతిస్థిమితం లేక బాధపడుతూ దుతూ దిక్కిస్తు పొందుతున్నారు. సోమవారం మధ్యాహ్నం గంగానేసు చెరువు వద్దకు వెళ్లి ఉన్నపళంగా అందులో దూకారు. స్థానికులు గుర్తించి కాపాడేందుకు యత్నించినా అతడి ఆచూకీ కనుపించలేదు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసు అధికారులు, అగ్నిమాప శక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గాలింపు 40 నిమిషాల తరవాత మృతదేహాన్ని వెలికి తీసి అతడి కుటుంబీకు లకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారు.

# బావిలో శవమై తేలి..

విజయేంద్ర (పాతచిత్రం)

**గంగావరం, నూస్‌టుడే:** పెద్దపం జాజి మండలం కోగిలేరు పంతాయతీకి చెందిన విజయేంద్ర సోమవారం పాదు పవిన బావిలో శవమై తేలారు. సీఐ ప్రసాద్ కథనం మేరకు.. శనివారం విజ యేంద్ర తన దిగ్రక్ష వాహనంలో ఇంటి నుంచి బయటవెళ్లి కల్లుపాకకు సమీపంలోని పాదు పవిన బావి వద్ద మద్యం తాగి బావిలో పడ్డాడని స్థానికులు తెల పడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రెండు రోజు లుగా బావిలో గాలింపు చేపట్టినా ఫలితం లేకపోయింది. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. శవపరీక్ష నిమిత్తం పల మచేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నమేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు..

విజయ్ (పాతచిత్రం)

**పలమనేరు, నూస్‌టుడే:** పట్టణంలోని గొల్లిక్లకోటూరు గ్రామానికి చెందిన విజయ్(31) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సోమవారం ఉదయం గ్రామ పొలిచేరువద్దిని చెట్టుకు చీరతో ఉరివేసుకుని దీపం కనిపించింది. ఒంటిపై గాయాలు ఉండటంతో ఆయి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల కిందట సమీప బంధువులతో గొడవ పడ్డారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పలమనేరు డీఎస్పీ రవిమనోహరాచారి పరిశీలించారు. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


EENADU Classifieds

EDUCATION

LAST CHANCE. B.Sc. BPED. Direct Degree (Intermediate BA, B.Com, B.Sc., BBA, BCA, BMLT, DMLT, B.Tech., Diploma, MA, M.Com, M.Sc., MBA, MCA, B.Ed., and Nursing, Regular/ Lateral Entry, Pu.No.) @ 9381219828

FINANCIAL SERVICES

Govt. జీర్ణస్థులకు, లబ్ధి పెద్దలకు (Secunderabad) లో పవర్ మాస్టర్ పట్టభద్రులకు లోన్ 50 వేలు నుండి 5 లక్షలు వరకు ఫ్రాంచ్ చేయబడును. అన్నీ ఆఫీసులకు! No: 1302309 @ 99665 47338.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల జాబ్‌నెస్ వృత్తపరాలు

80085 13290

మీ ఉత్పత్తులకు ప్రపంచ రోజు ఖచ్చితంగా లక్షలాది ఈనాడు ద్వారా తెలుపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనపై 5% GST వర్తింపము

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

3 BHK అపార్ట్‌మెంట్, అప్పుమయ్య పల్లెట్ వద్ద చల్లకుంట. చుట్టూ పెన్సింగ్, వీధిలో కార్పెట్ & సిమెంట్ మాయంలో కిమీ గం పెట్ అమ్మకానికి. @ 99896 00444

PLOT FOR SALE

GENERAL

నమకి

వేపుల్ పైపై ఆపకిని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొగదు పల్లెలో పైపై అపార్ట్ పేపు ఇంటి స్థలం అమ్మకానికి @ 95027 76175/ 74162 11584.

JOBS

ప్రమిత పైపై: సంస్థ నూతనంగా పేపు, గూనూరు, ఉంగుం, ఖుర్చి, పెనుగా లలోలో పనిచేయుటకు అర్హులైన టెన్ పాస్ అయిన అబ్బాయిలు కావలెను. @ 70938 94750